# Cyber Security Awareness Program on Rising Cyber Crimes

A cyber security awareness program was conducted to educate people about the rapid increase in cyber crimes. Speakers at the event stated that misuse of social media, online frauds, phishing, fake links, and digital scams are the major reasons behind the rise in such crimes. They warned the public to be careful while sharing personal and financial information online and advised avoiding unknown links and unverified messages or offers. The importance of digital awareness and cyber safety education, especially for youth and the general public, was strongly emphasized. The program was attended by officials, experts, and students. The photograph shows Sri.Ch.Malla Reddy Sir, addressing the audience on a stage with dignitaries seated behind, highlighting the technology and cyber awareness theme of the event.

సాక్షి

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎమెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్‌రూరల్:** ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్ట్‌లు వంటి విషయాల్లో అందరూ అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. బుధవారం గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో ఫోరెన్సిక్, సైబర్ సాంకేతికతలో ఆధునిక అంశాలపై రెండ్రోజుల పాటు అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. సైబర్ మోసాలను సాంకేతికతో కట్టడి చేసేందుకు విద్యార్థులు కృషి చేయాలని, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతీ రంగంలో నిత్యం ఎన్నో సవాళ్లు ఎదురౌతాయని వాటికి సాంకేతిక పరిష్కారాలతో నష్ట నివారణ జరపాలన్నారు. యూనివర్సిటీ వీసీ వీఎస్‌కేరెడ్డి,, సమన్వయకర్త ధనుంజయచారి పాల్గొన్నారు.

25/12/2025 | Medchal | Page : 9
Source : https://epaper.sakshi.com/